## నవోదయ విద్యార్థులకు
# విద్యుత్ షాక్

- ఒకరి మృతి, మరో ముగ్గురికి గాయాలు
- ఖమ్మం ఆస్పత్రికి తరలింపు



కూసుమంచి-కెరటం న్యూస్

కూసుమంచి మండలం, పాలేరులో విషాదం చోటుచేసుకుంది. కూసుమంచి మండలంలోని కోక్యా తండాకు చెందిన దుర్గానాగేందర్(16) 12వ తరగతి చదువుతున్నాడు. ఆగస్టు 3న పాఠశాలలో రీజనల్ స్పోర్ట్స్ మీట్ నేపథ్యంలో ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. ఈ ఘటనలో మరో ముగ్గురికీ తీవ్ర గాయాలయ్యాయి. వారిని ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలోనే దుర్గానాగేందర్ కన్నుమూశాడు.

కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
ఆదివారం 30, జులై 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## మీతోనే మేమున్నాం..
# భయం వద్దు..

- వరద బాధితులకు ఎంపీ నామ భరోసా
- భద్రాచలం గోదావరి వరద ప్రాంతాల్లో నామ నేతృత్వంలో ఎంపీల విస్తృత పర్యటన
- పునరావాస కేంద్రాల సందర్శన
- వరద బాధితులకు పరామర్శ
- భద్రాచలం కరకట్ట వద్ద గోదావరి వరద పరిశీలన
- కేసీఆర్ అండగా ఉన్నారు: నామ నాగేశ్వరరావు



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

మీతోనే మేమున్నామని, భయపడవద్దని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు గోదావరి వరద బాధితులకు అభయం ఇచ్చి, భరోసా కల్పించారు. శనివారం మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ, పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, పినపాక మిగతా 2లో..



## ముంపు ప్రాంతాలను సందర్శించిన
# మల్లు భట్టి విక్రమార్క

- మర పడవలు ద్వారా సున్నం బట్టి, మాల కాశీనగర్ గ్రామాల్లో పర్యటన
- ఆశ్రమ పాఠశాలలో పునరావాస కేంద్రం సందర్శన
- గ్రామస్తులతో మాట్లాడి పునరావాస కేంద్రాలకు వెళ్లాలని కోరిన సిఎల్పీ నేత

3 లో

## కలిసి పనిచేద్దాం..
# కాంగ్రెస్‌ను గెలిపిద్దాం

- పాలేరు నియోజకవర్గ పర్యటనలో మాజీ ఎంపీ పొంగులేటి
- రామసహాయం మాధవి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- పొంగులేటి మాధవరెడ్డిని కలవగా పాలేరు కాంగ్రెస్ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం

2 లో



## దళితుల అభ్యున్నతి, అభివృద్ధి
# కేసీఆర్‌తోనే సాధ్యం

- సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన దళితబంధుతో దళిత కుటుంబాలలో వెలుగులు..
- దళిత బంధు దేశానికే ఆదర్శం, భవిష్యత్తులో ప్రతీ దళిత కుటుంబానికి దళిత బంధు అందుతుంది
- బోనకల్ విస్తృత స్థాయి సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు



బోనకల్, కెరటం న్యూస్

బోనకల్ మండలం జానకిపురం తేజ ఫంక్షన్ హాల్లో జిల్లా దళిత నాయకులు గద్దల వెంకటేశ్వర్లు గారు, బోనకల్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంగల కనకయ్య అధ్యక్షతన జరిగిన ఎస్సీ సెల్ మండల స్థాయి విస్తృత సమావేశానికి జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ముఖ్యఅతిథిగా హాజరైనారు ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు దళిత నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ గారు రాష్ట్ర ముఖ్యమంత్రిగా అయిన తరువాత 70 ఏళ్ల స్వతంత్ర భారతంలో మిగతా 2లో..

# మీతోనే మేమున్నాం.. భయం వద్దు..



(మొదటిపేజీ తరువాయి..)

ఎమ్మెల్యే రేగా కాంతారావుతో కలసి శనివారం ఎంపీ నామ నేతృత్వంలో భద్రాచలం గోదావరి వరద ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా బూర్గంపాడు వ్యవసాయ మార్కెట్‌లోను, భద్రాచలం పబ్లిక్ స్కూల్ లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను సందర్శించి, వరద బాధితులను స్వయంగా కలుసుకొని, మాట్లాడి, వారి బాధలను అడిగి తెలుసుకుని, పరామర్శించారు. అనంతరం బూర్గంపాడును చుట్టుముట్టిన గోదావరి వరద నీటిలో నడిచి వెళ్లి, వరద పరిస్థితిని అంచనా వేశారు. గ్రామస్తులతోను, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు బూర్గంపాడు వద్ద ఉత్తరం, తూర్పు వైపు చుట్టుముట్టిన వరద నీటిలో నడిచి వెళ్లి, వరద తీవ్రతను సందర్శించారు. తర్వాత మంత్రి అజయ్ కుమార్ తో కలసి భద్రాచలం కరకట్ట ఎక్కి, గోదావరి వరద తీవ్రతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని చర్యలు యుద్ధప్రాతిపదికన తీసుకుందని, భయపడాల్సిన అవసరం లేదన్నారు. పోలీస్, రెవెన్యూ, అధికార యంత్రాంగం సర్వం సిద్ధమై సేవలందిస్తుందని, అప్రమత్తంగా ఉంటూ అత్యవసర పరిస్థితుల్లో పునరావాస కేంద్రాల్లో షెల్టర్ తీసుకోవాలన్నారు. పునరావాస కేంద్రాల్లో ఆహారం, మంచినీరు వంటి కనీస సదుపాయాలుండేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.సీఎం కేసీఆర్ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ అధికారులను, ప్రజల్ని అప్రమత్తం చేస్తున్నారని, సీఎం ఆదేశాల మేరకు ప్రజా ప్రతినిధులు ప్రజలతోనే ఉంటూ వారి కష్టాల్లో పాలుపంచు కుంటూ , ధైర్యం చెబుతు న్నారని అన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ఖమ్మం జిల్లా రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వర రావు, చిత్తారు సింహాద్రి యాదవ్, గొడ్డేటి మాధవరావు, మోరంపూడి ప్రసాద్, నామ సేవా సమితి నాయకులు పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్, మునిగంటి భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.



## దళితుల అభ్యున్నతి, అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యం

(మొదటిపేజీ తరువాయి..)

అభివృద్ధికి నోచుకోని దళిత కుటుంబాల్లో వెలుగులు నింపిన మహనీయుడని దళిత బంధుతో దళితుల కుటుంబాలలో వెలుగులు నింపారని అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్షిప్లు, గురుకులాలు, దళిత బంధు లాంటి గొప్ప గొప్ప పథకాలు ప్రవేశపెట్టి దళితుల తలరాతలను మారుస్తున్న అభినవ అంబేద్కర్ కెసిఆర్ గారిని రానున్న కాలంలో దళితుల కోసం ఇంతగా కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారికి మనమందరం అండగా ఉండాలని భవిష్యత్తులో ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు అందుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

## కలిసి పనిచేద్దాం.. కాంగ్రెస్‌ను గెలిపిద్దాం

కూసుమంచి, కెరటం న్యూస్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జూన్ రెండో తారీఖున ప్రజా జన గర్జన సభలో రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మొట్టమొదటిగా పాలేరు నియోజకవర్గం లోని కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు రామ సహాయం మాధవిరెడ్డిని పాలేరు గ్రామంలోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కల్వగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి మాధవిరెడ్డి సాధరంగా శాలువ కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె బాగోగులను అడిగి తెలుసుకున్నారు. హాజరైన కార్యకర్తల ను ప్రేమతో పలకరించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లక్ష్యంగా ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాధవిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసినందున పాలేరు వివిధ రాజకీయ పార్టీ నాయకుల్లో చర్చగా మారింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొరివి వెంకటరత్నం మువ్వ విజయబాబు మద్దినేని స్వర్ణ కుమారి, చావా శివరామకృష్ణ, రామ్ రెడ్డి చరణ్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు నీరుడు లాజరస్, మండల నాయకులు వల్లోజ్ తిరుమలేష్ ఆలేటి రాంబాబు బండారుపల్లి శ్రీను ఎల్లవుల రవి గుగులోతు వీరన్న తాళ్లపల్లి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటండి.. కాలుష్యాన్ని తగ్గించండి

- సింగరేణి లైజన్ ఆఫీసర్, సూపరింటెండెంట్ ఇంజనీర్ కలవల చంద్రశేఖర్
- కొత్తగూడెం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దిగ్విజయంగా కొనసాగుతున్న మొక్కలు నాటే కార్యక్రమం
- ఆరో రోజు శ్రీనగర్ పంచాయతీలో మొక్కలు నాటిన లయన్స్ క్లబ్ సభ్యులు

శామ్, జూలై29 (కెరటం ప్రతినిధి)

మొక్కలను నాటి కాలుష్యాలు తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ ప్రత్యేక రోజుల్లో మొక్కలు నాటాలని, మొక్కలతోనే మానవ మనుగడ ఉంటుందని, సమస్త జీవకోటికి మొక్కలే ప్రాణాధారమని సింగరేణి లైజన్ ఆఫీసర్, సూపరింటెండెంట్ ఇం జనీర్ కలవల చంద్రశేఖర్ తెలిపారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వారి పర్యావరణ పరిరక్షణా వారం పిలుపులో భాగంగా కొత్త గూడెం లయన్స్ క్లబ్ ఆధ్యంలో ఆరవ రోజు న శ్రీనగర్ గ్రామ పంచాయతీ ఐదవ లైన్‌లో సింగరేణి లైజన్ ఆఫీ సర్ కలవల చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలని నాటా రు. ఈ సందర్భగా కలవల చంద్రశేఖర్ మాట్లాడుతూ యునై టెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్ సంస్థ(యు.ఎన్.ఓ) అధికారులు జూన్ 5 న ప్రపంచ పర్యావరణ దినోత్సవము సందర్భముగా ప్లాస్టిక్ నిర్మూలన నినాదాన్ని ఇచ్చిందని, అలాగే మరల జులై 23 నుండీ 31 వరకు మొక్కలను నాటి పర్యావరణ రక్షణకు ప్రతీ ఒక్కరూ పాటుపడలని పిలుపు ఇచ్చిందని తెలిపారు. రోజురోజుకు భూమి, ధ్వని, వాయు, నీరు కాలుష్యాలు పెరుగుతున్నందున కాలుష్య నివారణ కొరకు మొక్కలను నాటాలని ప్రజలకు పిలపునిచ్చారు. ప్రోగ్రామ్ ఛైర్మన్ లయన్ కూర శ్రీధర్ మాట్లాడుతూ తన తండ్రి కూర బాలకృష్ణ పేరుతో చారిటబుల్ ట్రస్టు పెట్టినట్లు దాని ద్వారా అనేక సేవలు చేస్తున్నట్లు తెలిపారు. వారీ తండ్రి ఆశయ సాధన కోసం లయన్స్ క్లబ్‌లో చేరి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అన్నారు. లయన్స్ క్లబ్ కార్యదర్శి లగడపాటి రమేష్, కోశాధికారి చెరుకు శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ ఛైర్పర్సన్ పళ్లపోతు శ్రీనివాస్, కొయ్యడ నగేశ్, మైనేని మోహన్ రావు, శ్రీనగర్ కాలనీ గ్రామ సర్పంచ్ పునేం నాగేశ్వరావు, గ్రామస్థులు తలారి రాంచందర్, వీరా చారి, ప్రవీణ్, వెంకటయ్య పాల్గొన్నారు.




## వరద బాధితులకు అండగా కావ్య హాస్పిటల్స్

- కావ్య హాస్పిటల్ తరుపున వరద బాదితులకు ఉచిత వైద్యం మందులు పంపిణీ

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం నగరంలో ప్రముఖ ఎండోక్రైనాలజిస్ట్ గా విశేష వైద్య సేవలు అందిస్తున్న డా.కావ్య హాస్పిటల్ తరుపున వరద బాధితులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఖమ్మం నగరంలోని నయా బజార్ పునరాసవ కేంద్రంలో కావ్య హాస్పిటల్ సీఈఓ డా.కావ్యచంద్ యలమూడి స్వయంగా ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. భారీ వర్షాలతో ఏర్పడిన వరదలతో ప్రజలు అనారోగ్యం భారిన పడకుండా ముందస్తుగానే వారికి ఆరోగ్యం పట్ల, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వైద్య శిబిరానికి వచ్చిన వారికి ఉచితంగా పరిక్షలు నిర్వహించి, పలువురికి ఉచిత మందులు అందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తోట రామారావు-గోవిందమ్మ, కావ్య హాస్పిటల్ చైర్మన్ రవీందర్ యలమూడి మరియు సిబ్బంధి పాల్గొన్నారు.






# ముంపు ప్రాంతాలను సందర్శించిన భట్టి

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

గోదావరి వరదలతో నీట మునిగిన భద్రాచలం డివిజన్ పరిధిలోని సున్నంబట్టి, మాల కాశీ నగర్ గ్రామాలను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత భట్టి విక్రమార్క మల్లు, స్థానిక ఎమ్మెల్యే పొదెం వీరయ్య తో కలిసి మర పడవలు వేసుకొని ఆ గ్రామాలను పరిశీలించారు. గత రాత్రి ఇరు గ్రామాలకు చెందిన కొందరిని పునరావాస కేంద్రాలకు తరలించామని భట్టికి చెప్పిన అధికారులు ఇప్పటికీ ఆ గ్రామంలోనే ఉన్న మరికొందరు వారితో మాట్లాడి పరిస్థితులను అడిగి తెలుసుకున్న భట్టి విక్రమార్క పెరుగుతున్న గోదావరి ఉధృతి కారణంగా మిగత వారిని కూడా పునరావాస కేంద్రాలకు వెళ్ళాలని కోరిన సిఎల్పీ నేత భట్టి తమ పశువులు, వస్తువులు వదిలి రావడం ప్రతి ఏడాది ఇదే ఇబ్బందులు పడుతున్నామని సిఎల్పీ నేత భట్టి కి వివరించిన సున్నం బట్టి, మాల కాశీ నగర్ వాసులు. అంతకు ముందు తాలవాయి బాడువ ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో బాధితులతో మాట్లాడి అక్కడ వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆహారం సమయానికి అందటంలేదు అని, త్రాగునీరు కూడా ఇబ్బందిగా ఉన్నది అని భాదితులు సిఎల్పీ నేత కు వివరించారు.

## కొత్తగూడెం పునరావాస కేంద్రం సందర్శన

- **పాత ఇండ్లలో ఇబ్బందులు పడుతున్నాం.. ఒకే ఇంట్లో అనేక కుటుంబాల నివాసం ఉంటున్నాం: భాదితులు**
- **నాలుగు నెలలు ఓపిక పట్టండి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే**
- **ఇందిరమ్మ రాజ్యం లో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుంది: సిఎల్పీ నేత భట్టి విక్రమార్క**

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

భారీ వర్షాలకు ఇండ్లు దెబ్బతిని కొత్తగూడెం పాఠశాల లో పునరావాసం లో ఉన్న పాత కొత్తగూడెం కు చెందిన 40 కుటుంబాలను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత భట్టి విక్రమార్క మల్లు. భారీ వర్షాలకు దెబ్బతిన్న పాత కొత్తగూడెం లో దళితుల 40 ఇండ్లు గత వారం రోజులుగా పునరావాస కేంద్రంలో ఉన్న భాదితులు. ప్రతి



ఏడాది ఇదే తంతు అని సిఎల్పీ నేత తో వాపోయిన భాదితులు. డబుల్ బెడ్ రూం అన్నారు,మళ్ళీ 5 లక్షలు అన్నారు,3 లక్షలు అన్నారు ఇప్పటి ఏమి గతిలేదు, పిల్లలు,మహిళలు ఇబ్బంది పడుతున్నాం అని చెప్పిన భాదితులు. మరో నాలుగు నెలలు ఓపిక పట్టండి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ రాజ్యం వస్తుంది. మీలాంటి వారందరికీ ఇండ్ల స్థలాలు,ఇండ్లు కట్టుకోడానికి 5లక్షల రూపాయల ఇంటి సహాయం అందిస్తాం అని బాధితులకు భరోసా ఇచ్చిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆయనతో కలిసి టిపిసిసి ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు భాదితులు పరామర్శించారు.





## భద్రాద్రి-కొత్తగూడెంలో ముంపు ప్రాంతాలను పరిశీలించిన భట్టి

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

కొత్తగూడెం- భద్రాచలం మధ్యన కిన్నెరసాని నది బ్రిడ్జి నుంచి గోదావరిలో కొట్టుకుపోయిన నాగారం చెక్ డ్యామ్ ను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రెండు సంవత్సరాల క్రితం రూ.16 కోట్లతో నిర్మాణం చేసిన చెక్ డ్యామ్ గోదావరి వరదల్లో కొట్టుకుపోవడం నాసిరకంగా నిర్మాణం చేయడమే కారణమన్నారు. చెక్ డ్యామ్ నిర్మాణం చేస్తున క్రమంలో ఇక్కడి ప్రజలు చాలాసార్లు అధికారుల వద్దకు వెళ్లి నాసిరకంగా నిర్మాణం చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. సంబంధిత అధికారులు ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను ఎవరు పట్టించుకోలేదు. అధికారుల నిర్లక్ష్యం, నాసిరకంగా కాంట్రాక్టర్ చేసిన నిర్మాణం వల్ల గోదావరి నదిలో చెక్ డ్యామ్ కొట్టుకుపోయి ప్రజాధనం వృధా అయ్యింది రాష్ట్ర ప్రభుత్వం అనేక వాగులపై నిర్మించిన చెక్ డ్యామ్ లు వరదల్లో కొట్టుకుపోయాయి. 15 సంవత్సరాల కిందట నిర్మాణం చేసిన చెక్ డ్యామ్ లను ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పాదయాత్ర చేసిన క్రమంలో చూశాను. ఇంకా అవి అలాగే పటిష్టంగా, గట్టిగానే ఉన్నాయి. బిఆర్ఎస్ పాలనల్లో వేలాది కోట్ల రూపాయలతో నిర్మాణం చేసిన చెక్ డ్యాముల వరదల్లో కొట్టుకుపోవడం వల్ల ఆ నిధులు నీళ్లలో పోసినట్టుగా అయింది. బిఆర్ఎస్ నాయకుల కోసమో.., కార్యకర్తల లబ్ధి కోసమో ఈ చెక్ డ్యామ్ లను డిజైన్ చేసి ప్రభుత్వం అప్పగిస్తే నాసిరకంగా కట్టడం వల్ల రాష్ట్రంలో వందలాది చెక్ డ్యాములు నిర్మాణం కోసం వెచ్చించిన ప్రజల సంపద వేల కోట్ల రూపాయలు ఇలా నీళ్లలో పోసినట్టుగా అయ్యింది. భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని సమయాత్తం చేయకపోవడం వల్ల, వాళ్లను పాలన పరంగా వరద సహాయక చర్యల్లో పాల్గొనే విధంగా అప్రమత్తం చేయకపోవడం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో వరదల వల్ల ప్రాణనష్టం జరిగిన సంఘటనలు వెలుగు చూశాయి. ఇది చాలా దురదృష్టకరం. దీనికి బాధ్యత ప్రభుత్వ వైఫల్యం. ప్రభుత్వ యంత్రాంగాన్ని వాళ్ళ పని, వాళ్ళని చేసుకోనివ్వకుండ, బిఆర్ఎస్ పార్టీకి పనికొచ్చేటువంటి యంత్రాంగంగా, ప్రభుత్వ యంత్రాంగాన్ని మార్చడం వల్ల, ప్రజల కోసం పనిచేయడం వదిలి పెట్టి రాజకీయ పార్టీ కోసం పని చేసే యంత్రాంగంగా మారడం వల్ల, ఇలాంటి విపత్కర పరిస్థితి వచ్చినప్పుడు అధికార యంత్రాంగం పూర్తిగా వైఫల్యం చెందడం వల్ల ప్రజలు తీవ్రమైన నష్టాన్ని ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రజలు దీన్ని గమనించాలి. ఈ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను ఇప్పటికైనా మిగతా కార్యకలాపాలు బంద్ చేసి పాలన యంత్రాంగం పై సమీక్ష చేయాలి. వరద ప్రాంతాల్లో ముంపునకు గురవుతున్న ప్రజలకు కావలసిన సహాయక చర్యలు అందించడమే కాకుండా నివారణ కావలసిన ప్లానింగ్, ఆలోచన చేయాలి. వరదల వల్ల నష్టపోయిన ప్రాంతాలకు అధికారులను వెంటనే పంపించి నష్టం అంచనా వేయించి నష్టపోయిన ప్రజలకు తగు నష్టపరిహారం అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి విజ్ఞప్తి చేస్తున్న ప్రజలకు వెంటనే నష్టపరిహారం అందించని పక్షంలో పెద్ద ఎత్తున నష్టపోయిన ప్రజలు అహకారాలతో రాష్ట్రంలో పాలన లేదన్న మానసిక వేదనకు గురయ్యే ప్రమాదం ఉంటుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రజలకు ఇచ్చిన హామీలు మర్చిపోవడం వెన్నతో పెట్టిన విద్య గత సంవత్సరం భద్రాచలం ముంపు ప్రాంతాలను సురక్షిత ప్రాంతాలకు తరలించి రూ. 1000 కోట్లతో అభివృద్ధి చేస్తామని చెప్పి ఏడాది కావస్తున్నది. సీఎం మాటలు నీటి మూటలే తప్ప



## మహిళలతో కలిసి వరి నాట్లు వేసిన మల్లు భట్టి విక్రమార్క

- **సమస్యలు ఏకరువు పెట్టుకున్న మహిళలు**
- **డిగ్రీ పట్టాలు చేత పట్టుకొని కూలీ పనులకు వెళ్తున్న పట్టభద్రులు**

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

గోదావరి వరదలతో అతలాకుతలమైన భద్రాచలం డివిజన్ పరిధిలో మునక ప్రాంతాలను పరిశీలించడానికి వచ్చిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత భట్టి విక్రమార్క మల్లు స్థానిక ఎమ్మెల్యే పోదేం వీరయ్యతో కలిసి భద్రాచలం నుండి దుమ్ముగూడెం వెళ్ళే మార్గం మధ్యలో పాత నారాయణ పేట వద్ద వరి నాట్లు వేస్తున్న మహిళల తో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకొని వారితో కలిసి భట్టి విక్రమార్క వరి నాట్లు వేశారు. ఈ సందర్భంగా మహిళలు భట్టి విక్రమార్క వారి సమస్యలు ఏకరువు పెట్టారు వీరభద్రమ్మ అనే మహిళ నేను బీఎస్సీ నర్సింగ్ చేసి ఉద్యోగ అవకాశాలు లేక కూలీ పనులకు వస్తున్నా అని చెప్పగా మరో మహిళ కురం నాగమణి తాను కూడా బి. కాం కంప్యూటర్స్ చేసి కూలీ పనులతో జీవనం వెళ్లదీస్తున్నాము అని భట్టి విక్రమార్క తో తమ ఇబ్బందులు చెప్పారు అలాగే మరి కొందరు ఐటీడీఏ నుండి మాకు బోర్లు వేసుకోడానికి ఎటువంటి నిధులు అందడం లేదు అని కొందరు భట్టి విక్రమార్క విన్నవించారు...వారి సమస్యలు సవదానంగా విన్న సిఎల్పీ నేత భట్టి విక్రమార్క మరో నాలుగు నెలల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ రాజ్యం వస్తుంది మీ అందరి సమస్యలు పరిష్కారం అవుతాయి అని వారికి భరోసా నిచ్చారు.



## మాజీ వీఆర్ఓ ఉద్యోగుల సమస్యల

# పరిష్కారానికి కృషి చేస్తాం

- మాజీ విఆర్వోల హక్కుల సాధన కమిటీ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న టీఎన్జీవో యూనియన్ జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం నగరంలోని టీఎన్జీవో ఫంక్షన్ హాల్‌లో శనివారం మాజీ విఆర్వో ఉద్యోగుల హక్కుల సాధన కమిటీ సమావేశం మాజీ అధ్యక్షులు షేక్.నాగుల్ మీరా అధ్యక్షతన జరిగిన సమావే శానికి టీఎన్జీవో యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేక్.అఫ్జల్ హసన్, ఆర్.వి.ఎస్. సాగర్‌లు హాజరైనారు. తొలుత మాజీ విఆర్వోల కమిటీ సమావేశంలో పాల్గొన్న ఉద్యోగులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇతర శాఖలలోకి సర్దుబాటు చేసిన మాజీ విఆర్వోల పూర్తి సర్వీస్‌ను పరిగణలోకి తీసుకుని సినియార్టీ కౌంట్ చేయాలని కోరారు.సర్వీస్ రూల్స్ వర్తించని సంక్షన్ పోస్టులు లేని మరియు ఫండ్స్‌తో కొనసాగే ఎస్సి,ఎస్టీ,బిసి మైనార్టీ గురుకులలు, ఎస్సి కార్పొరేషన్, లైబ్రరీస్,జిసిసి వంటి శాఖల్లో సర్దుబాటు చేసిన విఆర్వోలను తక్షణమే ప్రభుత్వ శాఖల్లో సర్దుబాటు చేయాలని తెలిపారు. అదేవిధంగా సినియార్టీ ప్రకారం అర్హత ఉన్న వారిని ప్రమోషన్లు కల్పించాలని అన్నారు. ఇతర జిల్లాల్లో సర్దుబాటు చేసిన విఆర్వోలను,పూర్వ జిల్లాలోని ప్రభుత్వ శాఖలో సర్దుబాటు చేయాలని అన్నారు.జూనియర్ అసిస్టెంట్ పోస్టుల ఖాళీలను గుర్తించి కౌన్సిలింగ్ పద్దతిలో తిరిగి సర్దుబాటు చేయాలని కోరారు. సర్ ప్లస్,రీడిప్లాయిమెంట్ గా కాకుండా అడ్మినిస్ట్రేషన్ గ్రౌండ్ లో సర్దుబాటు చేయడం జరిగిందన్నారు.తక్షణమే జీవోను సవరణ చేయాలని తెలిపారు. విఆర్వోల శాఖలో సర్వీస్ పరమైన అనేక సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం వెంటనే మార్గదర్శకాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మాజీ విఆర్వోల సమస్యలను నుద్దేశించి టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్ మాట్లాడుతూ మాజీ విఆర్వోల సర్వీస్ సమస్యలను టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్ష,కార్యదర్శులు శ్రీ మామిళ్ళ రాజేందర్,మారం జగదీష్ ల దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వంతో చర్చించి సమస్యలకు పరిష్కారం చూపే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో మాజీ జిల్లా అధ్యక్షులు కూరపాటి రంగరాజు ,టీ ఎన్ జీ ఓ రాష్ట్ర ఉపాధ్యక్షులు నందగిరి శ్రీను,రాష్ట్ర కార్యదర్శి జి.ఎస్.ప్రసాద్ రావు,మహిళా విభాగం అధ్యక్షురాలు శాబాసు జ్యోతి,సెక్రెటరీ స్వప్న,వైస్ ప్రెసిడెంట్ జ్యోతి,హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు నీరు కొండ చంద్రశేఖర్,జిల్లా బాధ్యులు బుద్ధా రామకృష్ణ,మాజీ విఆర్వోల జిల్లా కార్యదర్శి నాగేంద్రబాబు, నేలకొండపల్లి టీఎన్జీవో ఫోరమ్ అధ్యక్షులు లావన్ కుమార్,జిల్లా సహాయ కార్యదర్శి ధరవత్ భాస్కర్,ఆర్.శేఖర్,కిషోర్,షేక్.జానిమియా, అంగోతు ఉపేందర్,శ్రీనివాసరావు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.







# సంక్షోభంలో పాఠశాల విద్య

- ఉపాధ్యాయ పదోన్నతులు కల్పించాలి
- చావా దుర్గాభవాని, యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు

ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్

తెలంగాణ రాష్ట్రంలో పాఠశాల విద్య తీవ్ర సంక్షోభంలో ఉందని టీఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చావా.దుర్గాభవాని ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం టిఎస్‌యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యాలయంలో జి.వి.నాగమల్లేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో పర్యవేక్షణ అధికారులు లేకపోవడం, ప్రధానోపాధ్యాయులు సబ్జెక్టు టీచర్ల కొరత వల్ల ప్రభుత్వ విద్యా వ్యవస్థ తీవ్ర సంక్షోభానికి దారితీసిందన్నారు. కోర్టు కేసు కారణంగా ఆరు నెలలుగా పదోన్నతులు, బదిలీల ప్రక్రియ ఆగిపోయిందని, ప్రభుత్వం తక్షణమే స్పందించి రానున్న ఎన్నికల కోడ్ దృష్టిలో ఉంచుకొని కనీసం పదోన్నతులనైనా వెంటనే చేపట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర మొదటి పిఆర్‌సిలో 22 నెలల ఆర్థిక ప్రయోజనాలను నష్టపోయిన విషయాన్ని గుర్తు చేస్తూ, కనీసం 1.7.2023 నుంచైనా రెండవ పిఆర్సి అమలు చేస్తూ, మధ్యంతరభృతి ఇవ్వాలని , తక్షణమే పిఆర్సి కమిటీ వేసి వీలైనంత తొందరగా కమిటీ నివేదికను తెప్పించి, అమలు చేసేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే పెండింగ్ డిఏలు, పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని, ఆయా యజమాన్యాల ఉపాధ్యాయుల సమస్యలైనటువంటి కేజీబీవీ, రెసిడెన్షియల్ స్కూల్స్ ఉపాధ్యాయుల బేసిక్ పే డిమాండ్, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను తక్షణమే చేపట్టాలని, 2003 డియస్సీ ఉపాధ్యాయులకు పాతపెన్షన్ వర్తింపజేయాలని, రాష్ట్రంలో సిపిఎస్‌ను పూర్తిగా రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల తాయిలంగా తీసుకొచ్చిన పండిట్, పిఈటిల అప్‌గ్రేడేషన్‌లో న్యాయ వివాదాలను పరిష్కారం చేసి వెంటనే అప్‌గ్రేడెడ్ పోస్టులలో పండితులకు, పిఈటీలకు పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో టీఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు షేక్. మహబూబ్ అలీ, జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు, జిల్లా నాయకులు బుర్రి. వెంకన్న, షమీ, వల్లంకొండ. రాంబాబు, గీత, నిర్మలాకుమారి, రాందాస్, సుధాకర్, నరసయ్య, శ్రీకాంత్, సురేష్, ఉద్దండ్ పాల్గొన్నారు.

## పలు కుటుంబాలకు

# ఎంపీ నామ పరామర్శ

ఖమ్మం, జూలై 29, కెరటం న్యూస్

బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శనివారం ఖమ్మం నగరంలో పర్యటించి, పలువురిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ నామ వీడియోస్ కాలనీకి చెందిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మా నుకొండ రాధాకిశోర్ గారి కుమారుడు శ్రీధర్ గారు ఇటీవల ఆకస్మికంగా మృతి చెందారు. ఈ సందర్భంగా వారింటికెళ్లి రాధాకిషోర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతి తెలిపి , ధైర్యం చెప్పారు.అనంతరం గాంధీచౌక్ కు చెందిన వ్యాపార ప్రముఖులు మెళ్ళచెర్వు వెంకటేశ్వరరావు గారు ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొంది, ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. వారింటికెళ్లి వెంకటేశ్వరరావు గారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ, పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్, రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, జిల్లా టెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, నాయకులు వాకదాని కోటేశ్వరరావు, జి. మాధవరావు, నామ సేవా సమితి నాయకులు పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.



# వేద పాఠశాల ఏర్పాటుకు పొంగులేటి హామీ

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

జిల్లాలో వేద పాఠశాల ఏర్పాటుకు కృషి చేస్తానని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని పలు డివిజన్లలో శనివారం ఆయన పర్యటించారు. శ్రీనివాసనగర్‌లోని సత్యసాయి ఆశ్రమంలో జరిగిన బ్రహ్మణుల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ భగవంతుని ఆశీస్సులతో రాబోయే ఎన్నికల్లో ఖచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే జిల్లాలో వేద పాఠశాల, బ్రహ్మణ కులస్తుల కోసం ప్రత్యేకమైన కమ్యూనిటీ హాల్ తో పాటు వారి సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రముఖ వ్యాపారి, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవ్యాలయం కమిటీ చైర్మన్ మేళ్లచెరువు వెంకటేశ్వర రావు తదితర ప్రముఖులతో మాట్లాడారు. సరితా క్లినిక్ సెంటర్‌లో తలసేమియా వ్యాధితో బాధపడుతూ మృతిచెందిన శీనం కిరణ్ జయంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. తలసేమియా వ్యాధిగ్రస్తులకు రక్తదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన శీనం కిరణ్ తల్లిదండ్రులను, రక్తదాతలను అభినందించారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. వెంట డీసీసీబీ మాజీ చైర్మన్ ము వ్వా విజయబాబు, కార్పొరేటర్లు దొడ్డా నగేష్ యాదవ్, మలీదు జగన్, దుద్దుకూరి వెంకటే శ్వర్లు, కొప్పెర ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ నగర ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్, పీఎస్ఆర్ యూత్ నాయకులు దుంపల రవి కుమార్, మైనారిటీ నాయకులు ఇమామ్ భాయ్, మియా భాయ్, కొంగర జ్యోతిర్మయి, బోడా శ్రావణ్ కుమార్, పాలకుర్తి నాగేశ్వరరావు, కొట్టె ప్రసాద్, కొట్టె నాని, తోట ప్రసాద్, కె.వి. చారి, ధారమళ్ళ భాస్కర్ రావు, వేముల సీత, కాంపాటి రమేష్, మొగిలిచర్ల సైదులు, ఉత్తేజ్, బీరేష్, కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, కిలారు మనోహర్, మందడపు తిరుమలరావు, మదన్, చల్లగుండ్ల సురేష్, యువనేత గోపి తదితరులు ఉన్నారు.





### బీజేపీని గద్దె దించడమే

# కమ్యూనిస్టుల ప్రధాన ధ్యేయం

- మతోన్మాద, కార్పొరేట్ శక్తుల నుంచి ప్రజాస్వామ్య వ్యవస్థను రక్షించాలి
- పెట్టుబడిదారి దేశాలలో
- స■ క్షోభం పెరుగుతుంది
- సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బీ.వెంకట్, సిఐటియు నాయకులు రమేష్ కుమార్ మక్కడ్



ఖమ్మం, జూల్కె 29, కెరటం న్యూస్

దేశ సమైక్యత, సమగ్రతకు ముప్పు తెస్తున్న బిజెపిని గద్దె దించడమే కమ్యూనిస్టుల ప్రధాన ధ్యేయమని, నరేంద్ర మోడి ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి రాకుండా కమ్యూనిస్టులు ఐక్యంగా పని చేయాలని సిపిఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్, సిఐటి యు నాయకులు రమేష్ కుమార్ మక్కడ్ అన్నారు. సిపిఐ(ఎం) జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు ఖమ్మం సుందరయ్య భవనం నందు జరుగుతున్నవి. శనివారం మొదటి రోజు శిక్షణా తరగతులలో వర్తమాన రాజకీయాలు గురించి బి.వెంకట్, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలు గురించి రమేష్ కుమార్ మక్కడ్ బోధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ మతం, కులం, భాష, సంస్కృతి, ఆహార అలవాట్ల పేరుతో ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చ గొడుతుందని, లౌకిక తత్వానికి ప్రజాస్వామ్యానికి, సమైక్య స్ఫూర్తికి భంగం కల్పిస్తుందని, రాజ్యాంగబద్ధంగా ఏర్పడి స్వతంత్ర సంస్థలు, దర్యాప్తు సంస్థలను కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుని, సిబిఐ, ఈడి లాంటి సంస్థలను, గవర్నర్ల వ్యవస్థను తన రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించి ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వాలను అస్థిర పరుస్తుందని అన్నారు. కార్పొరేట్ కంపెనీలకు కోట్ల రూపాయల రాయితీలు ఇస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా ఆదాని, అంబానీ లాంటి కార్పొరేట్ సంస్థలకు అమ్ముతుందని, భారత ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి మతోన్మాద, కార్పొరేట్ శక్తుల రాజకీయాల నుంచి అత్యంత ప్రమాదం పొంచి ఉందని, నరేంద్ర మోడీ పాలనలో దేశం అనేక రంగాలలో వెనకబడిరదని, ద్రవ్యోల్బణం, పేదరికం, నిరుద్యోగం పెరిగిందని, అందుకే బిజెపి పార్టీని గద్దె దింపడానికి లౌకిక, ప్రజాస్వామ్య, ప్రగతిశీల పార్టీలన్నీ బిజేపికి వ్యతిరేకంగా ఏకమవుతున్నవన్నారు. పెట్టుబడిదారి దేశాలలో సంక్షోభం పెరుగుతుందని, అమెరికాకు వ్యతిరేకంగా చైనాకు అనుకూలంగా ప్రపంచ వ్యాప్తంగా కార్మికుల వర్గ పోరాటాలు పెరుగుతన్నవని, ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు వర్గ పోరాటాల లో చురుకుగా పాల్గొంటున్నారని, ప్రపంచంలో కమ్యూనిస్టులకు ప్రాధాన్యత పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎర్రా శ్రీకాంత్, పొన్నం వెంకటేశ్వరరావు, మాచర్ల భారతి, బుగ్గవీటి సరళ, కళ్యాణం వెంకటేశ్వర రావు,బండి రమేష్, వై. విక్రమ్, చింతలచెర్వు కోటేశ్వర రావు, బొంతు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

### రేపు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు,హెల్త్ కార్డులపై

# పోస్ట్ కార్డు ఉద్యమం

- జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయండి
- టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కమిటీ విజ్ఞప్తి

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

వర్కింగ్ జర్నలిస్టుల అందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ప్రభుత్వం జారీ చేసిన హెల్త్ కార్డులు అన్ని కార్పొరేట్ ప్రైవేట్ ఆసుపత్రుల లో చెల్లుబాటయ్యేలా చూడాలని డిమాండ్ చేస్తూ ఈనెల 31న ( సోమవారం) ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పోస్ట్ కార్డు ఉద్యమాన్ని చేపట్టాలని టియుడబ్ల్యూజే (ఐజేయు) , జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరావు ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, జర్నలిస్టులకు జారీ చేసిన హెల్త్ కార్డులు అన్ని కార్పొరేట్ ఆసుపత్రులలో అమలు అయ్యే విధంగా చూడడంతో పాటు హెల్త్ కార్డు లేని వారికి కొత్తగా హెల్త్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు ఖమ్మం జిల్లాలో అన్ని మండల కేంద్రాల్లో టియుడబ్ల్యూజే ఐజేయు ఆధ్వర్యంలో ఈ పోస్ట్ కార్డు ఉద్యమాన్ని జయప్రదం చేయాలని ,యూనియన్ జిల్లా, నియోజకవర్గ, మండల బాధ్యులు, ముఖ్యులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని వారు కోరారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో ఆ రోజు బొమ్మన సెంటర్లోని హెడ్ పోస్ట్ ఆఫీస్ ముందు ఉదయం 10 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రామనారాయణ ముఖ్యఅతిథిగా హాజరౌతారని కావునా ఖమ్మం నగరంలోని జర్నలిస్టు మిత్రులందరూ హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.



### ఖమ్మం వరద ప్రభావిత ప్రాంతాల్లో

# ఎంపీ నామ పర్యటన

- వరద నీటిలో నడుచుకుంటూ వెళ్లి బాధితులకు పరామర్శ
- బాధితులకు నామ అభయం
- మున్నేటి వరదకు కాంక్రీట్ రిటర్నింగ్ వాల్‌తో శాశ్వత పరిష్కారం
- ఖమ్మం వరద ప్రాంతాల్లో ఎంపీ నామ నాగేశ్వరరావు విస్తృత పర్యటన

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం నగరంలో 48,35 వార్డుల్లోను , బొక్కలగడ్డ, మోతీనగర్, జలగం నగర్ తదితర వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎంపీ నామ నాగేశ్వరరావు శనివారం పర్యటించి, వరద బాధితులను పరామర్శించారు. జలగం నగర్, కేబీఆర్ నగర్‌లో వరద నీటిలో దిగి నడుచుకుంటూ ఇంటింటికి వెళ్లి వరద బాధితులను కలసి వారి బాధలు అడిగి తెలుసుకున్నారు. గోడలు కూలిన ఇళ్లను కూడా పరిశీలించారు.ఈ సందర్భంగా వరదల్లో గల్లంతై చనిపోయిన పెంద్రా సతీష్ కుటుంబాన్ని పరామర్శించారు. చనిపోయిన సోను కుటుంబాన్ని నామ పరామర్శించారు.

#### అండగా ఉంటాం : నామ

ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ వరద బాధితులను కేసీఆర్ ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని తెలిపారు. ఆందోళన పడాల్సిన పని లేదన్నారు. ప్రతి బాధిత కుటుంబాన్నీ అదుకుంటా మన్నారు. 15 ఏళ్ల క్రితం ఇంత స్థాయిలో వరదలు వచ్చాయని మళ్లీ ఇప్పుడు మున్నేటికి వరద భారీగా వచ్చిందన్నారు. భవిష్యత్ లో వరద ముంపును నివారించేందుకు శాశ్వత స్థాయిలో ఖమ్మం లో మున్నేటికి ఇరువైపులా కాంక్రీట్ రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి చర్యలు తీసుకొని, వరద నుంచి విముక్తి కలిగించేందుకు కృషి చేస్తామని చెప్పారు.కేసీఆర్ ఆదేశాలతో ప్రజా ప్రతినిధులు ప్రజల మధ్యే ఉన్నారని, అన్ని విధాలా ఆదుకుంటున్నారని అన్నారు.వార్డు, గ్రామ, మండల, జిల్లా నాయకత్వమంతా వరద బాధితులకు అండగా నిలిచారని, వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఆస్తి, ప్రాణ నష్టం సంభవించకుండా అధికార యంత్రాంగం అన్ని శక్తులు కూడగట్టుకొని పని చేసిందన్నారు. ఈ కార్యక్రమాల్లో రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, రూరల్ ఎంపిపి బెల్లం ఉమా , పార్టీ రూరల్ మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, జెట్పీటీసీ వరప్రసాద్, నాయకులు చిత్తారు సింహాద్రి యాదవ్, మోరంపూడి ప్రసాద్, గొడ్డేటి మాధవరావు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### నేరడలో ఘనంగా

# పీర్ల పండుగ



చింతకాని, కెరటం న్యూస్

త్యాగానికి ప్రతిరూపమైన ఇమామ్ హస్సన్, హుస్సేన్ బలిదానం గుర్తుచేసుకుంటూ నేరేడలో పీర్ల పండగ నిర్వహించారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం లోని నేరేడ గ్రామం లో మొహరం పండుగ చాలా ఘనంగా నిర్వహించారు. ఇక్కడ దాదాపు వంద సంవత్సరాలు పైగా పండుగ నిర్వహిస్తున్నారు. కులమతాలకు అతీతంగా గ్రామంలో ప్రతి ఒక్కరు పాల్గొని పండుగ 10 రోజులపాటు నిష్టగా నిర్వహించారు. ఇక్కడ అన్ని కులాల వారు కలిసి భయభక్తులతో పండుగ జరుపుకుంటారు. ఈ ఊరిలో ముఖ్యంగా మొహర్రం చంద్రోదయం కనబడిన రోజు నుండి ఆషురా రోజు వరకు మద్యము, మత్తు పానీయాలు మరియు మాంసాహారం ముట్టరు. ఈ సాంప్రదాయ గ్రామంలో అన్ని కులాల వారు పాటిస్తారు. శనివారం పండుగ చివరి రోజు కావడము వలన పీర్లను గ్రామ పుర వీధుల్లో ఊరేగించారు. ప్రతి ఒక్కరూ ఇమామ్ హస్సన్, హుస్సేన్ ఆశీర్వాదం తీసుకొని బెల్లంతో తయారు చేసిన పానకము నీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆలస్యం నరసింహారావు (పటేల్), ఆలస్యం మధు, ప్రసాద్, పెద్ద నరసింహారావు, మాజీ సర్పంచ్ జిల్లా రైతు బంధు నాయకులు మంకెన రమేష్, మాజీ సర్పంచ్ కిలారు సూర్యప్రకాష్ రావు, కిలారు భూషయ్య,ఆలస్యం నాగేశ్వరావు, శివ కృష్ణ, వంకాయలపాటి పెద్ద వెంకయ్య, పులిపాటి వెంకయ్య రిటైర్డ్ (ఎస్ ఈ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్), ముస్లిం గ్రామ పెద్దలు సౌందు సాహెబ్, షేక్ అఫ్జల్, పెద్ద ముజవర్ మదర్ సాహెబ్, షేక్ మీరా (పంగిడి బుజ్జ),ఎంపీటీసీ కొల్లి యామిని, సర్పంచ్ గొర్రెముచు ఈశ్వరమ్మ, ఉప సర్పంచ్ దూసరి గోపాల్ రావు, గ్రామ పెద్దలు నున్న తాజుద్దీన్, నన్నక కోటయ్య, వంకాయలపాటి సత్యం, ఆలస్యం రాములు, దూసరి నేతాజీ, వంకాయలపాటి మాధవరావు, ఆలస్యం నరసయ్య, బాబు, మేడా అప్పారావు, షేక్ జాని మీయ (రామాపురం) పులిపాటి బాబు, వడ్డేపుడి ముత్తయ్య, చెవుల ఖాదర్ బాబు,వడ్డేపుడి క్రిష్ణ. వడ్డేపుడి బాబు, రాగం లింగబాబు, చెవుల ప్రసాద్, చెవుల తిరపయ్య, దోమకొండ వెంకన్న, కోట బుచ్చాలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# రూరల్‌లో రామ్ రెడ్డి శ్రీచరణ్ రెడ్డి

ఖమ్మం రూరల్, కెరటం న్యూస్

ఖమ్మం రూరల్ పెద్ద తండా గ్రామపంచాయతీ జలగం నగర్ చెందిన కాంగ్రెస్ నాయకుడు ఎస్ కే హుస్సేన్ గారి కుమారుడు జానీ మియా అనారోగ్య కారణం వల్ల మరణించారు. ఆ వార్త తెలుసుకుని వారి భౌతిక గాయాన్ని పూలమాలవేసి, నివాళులర్పించారు, వారి కుటుంబానికి అండగా ఉంటామనిహామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నాయకులు తీర్దల మాజీ సర్పంచ్ బోడ వెంకన్న, యరబోలు శ్రీను, కందుకూరి వెంకటనారాయణ, భుక్య సురేష్ నాయక్, బానోత్ హరినాథ్, బానోత్ కిషోర్, దాసరి వెంకన్న, బెల్లంకొండ కిరణ్, సంగయ్య, నరేందర్, మోసిన్, తదితులు పాల్గొన్నారు.